సీపీఐ రాష్ట్ర నూతన కార్యదర్శి ఈశ్వరయ్యకు ఘన సత్కారం

విశాలాంధ్ర - గాజువాక: సీపీఐ రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్యను సీపీఐ శ్రేణులు ఘనంగా సత్కరించారు. విశాఖ పర్యటనకు విచ్చేసిన ఈశ్వరయ్యను గాజువాక నియోజక వర్గ సీపీఐ నాయకులు, మహిళా సమాఖ్య నేతలు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈశ్వరయ్యను సత్కరించిన వారిలో సీపీఐ నాయకులు జి.బోసుబాబు, పల్లేటి పోలయ్య, కె.పోతయ్య, మహిళా సమాఖ్య నేతలు కె.వనజాక్షి, పిల్లా పద్మ, దేముడమ్మ ఉన్నారు.

ఏసీబీ ఉచ్చులో ఏఎస్ఓ

అదుపులో నిందితుడు

విశాలాంధ్ర - గాజువాక: ఏసీబీకి ఏఎస్ఓ బుధవారం పట్టుబడ్డారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు సైతం తోసి రాజని లంచం డిమాండ్ చేస్తూ అధికారులకు పట్టుబడటం ఈ ప్రాంతంలో సంచలనం అయింది. ఈ కేసుకు సంబంధించి డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదగంట్యాడకు చెందిన ఒక వ్యాపారి పిడిఎస్ రైస్ తరలింపు కేసులో న్యూ పోర్టు పోలీసులు పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశారు. కోర్టు కేసుల తర్వాత ఈ వ్యవహారం జిల్లా జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణకు వచ్చింది. ఈ క్రమంలో జెసి సర్కిల్ 3 ఏఎస్ఓ టి.కృష్ణకు పోలీసులు సీజ్ చేసిన వాహనాలు విడుదల చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను ఏఎస్ఓ బేఖాతరు చేస్తూ లంచం డిమాండ్ చేశారంటూ అభియోగం. ఇది ఇలా ఉండగా అక్టోబర్ నెలలో వచ్చిన ఉత్తర్వులు అమలు చేయకపోవడంపై బాధితుడు కలత చెంది లంచం వ్యవహారాన్ని ఏసీబీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ పరిణామంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. బుధవారం ఏఎస్ఓ టి.కృష్ణకు బాధితుడు పదివేల రూపాయలు లంచం ఇవ్వచూపుతూ ఉండగా అక్కడికక్కడే పట్టుకున్నట్టు డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. దీంతో నిందితుడు కృష్ణను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ప్రజా సంబంధాల విషయాలలో లంచావతారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచనలు చేశారు. ఏ ప్రభుత్వ అధికారికి ఇటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదని ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రభుత్వ సేవలను ఆయా చట్టాలను అనుసరించి ప్రజలు ఉచితంగానే పొందడం వారి హక్కుగా గుర్తించాలని జాగృతం చేశారు.

అవును వాళ్లిద్దరూ ఒక్కటే...

హైదరాబాద్‌లో గంటా పుట్టిన రోజు వేడుకల్లో ప్రత్యక్షమైన ముత్తంశెట్టి శ్రీనివాస్

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు అంటూ ఎవరూ ఉండరని మరోసారి నిరూపించారు ఈ ఇద్దరు మిత్రులు. 2024 ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం నుంచి ప్రత్యర్థులుగా పోటీ చేసిన ఆ మిత్రులు శ్రీనివాసులు ఇద్దరు ఇప్పుడు ఒకటైపోయారు. వారే మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు. డిసెంబర్ ఒకటో తేదీ రాత్రి హైదరాబాదులో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకల్లో సినీ, రాజకీయ నాయకులు హాజరయ్యారు. ఆ వేడుకల్లో ముత్తంశెట్టి శ్రీనివా సరావు ప్రత్యక్షమయ్యారు. లోపాకారికంగా ఎప్పటినుంచో మిత్రులుగా ఉన్నప్పటికీ, మీడియా ముఖంగా ఇద్దరు కలిసి ఒకే కార్యక్రమంలో పాల్గొనడం ఎన్నికల తర్వాత ఇదే కావడంతో అంతా చర్చనీయాంశంగా మారింది.

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: భీమిలి నియోజకవర్గంలో ఆ ఇద్దరు మిత్రులు రెండు వర్గాలుగా, రెండు పార్టీల్లో ప్రాతినిధ్యం వహిస్తూ వస్తున్నారు. గంటా సహకారం, చొరవతోనే రాజకీయాల్లోకి వచ్చిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు అనకాపల్లి ఎంపీగా, రెండుసార్లు భీమిలి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది వైసీపీ ప్రభుత్వంలో జగన్ మంత్రివర్గంలో మంత్రి స్థానం సంపాదించుకున్న ముత్తంశెట్టి 2024 ఎన్నికల్లో కూడా వైసిపి నుంచి మరోసారి భీమిలి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆఖరి నిమిషంలో భీమిలి నియోజకవర్గం నుంచి టికెట్ పొందిన గంటా శ్రీనివాసరావు కూడా టిడిపి నుంచి పోటీ చేయడంతో వీరిద్దరూ ప్రత్యర్థులుగా ఆ ఎన్నికల్లో సాయ శక్తులా పోటీపడ్డారు. కూటమి గాలి లో మరోసారి భీమిలి నుండి గెలుపొందిన గంటాకు మాత్రం మంత్రి పదవి దక్కలేదు. ఎన్నికలు జరిగిన ఆరు నెలల తర్వాత ముత్తంశెట్టి శ్రీనివాసరావు వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. తర్వాత ఆయన ఏ పార్టీలో చేరకపోయినప్పటికీ, జనసేనలో చేరుతారని, బిజెపిలో చేరుతారని ప్రచారం సాగుతూనే ఉంది. ఒకప్పుడు రాజకీయ గురుశిష్యులుగా, మంచి మిత్రులుగా ఉన్న గంటా, ముత్తంశెట్టి ఇప్పుడు మళ్లీ ఒకటైపోయారు. భీమిలి నియోజకవర్గంలో వైసీపీ క్యాడర్‌ను కాపాడుకునేందుకు ఆ పార్టీ అధినేత జగన్ విజయనగరం జడ్పీ చైర్మన్ చిన్న శ్రీనుకు భీమిలి నియోజకవర్గం బాధ్యతలు అప్పగించారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన వీరంతా ఒకటి కావడంతో రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఒకరినొకరు దుమ్మెత్తి పోసుకోకుండా, విమర్శించుకోకుండా చల్లగా, చాప కింద నీరులా, ఎవరి పనులు వాళ్ళు చక్కబెట్టేసుకుంటున్నారు. ప్రస్తుతం ఇద్దరి రాజకీయ భవిష్యత్తు భీమిలి నియోజకవర్గంపైనే ఆధారపడి ఉంది. త్వరలో నియోజకవర్గాల పునర్విభజన సందర్భంగా భీమిలి నియోజకవర్గం రెండు నియోజకవర్గాలుగా విభజన చెందుతాయని, వీరిద్దరూ మళ్లీ ఇక్కడే ప్రాతినిధ్యం వహిస్తారని కూడా ప్రచారం సాగుతుంది. వచ్చే ఎన్నికల నాటికి వీరిద్దరూ మళ్లీ ఒకే పార్టీలో ఉంటారా ? లేదా రాజకీయ ప్రత్యర్థులుగా మళ్లీ పోటీ చేస్తారా ? అన్నది వేచి చూడాల్సిందే. ప్రస్తుతం భీమిలి నియోజకవర్గంలో ప్రజలందరికీ ఈ శ్రీనులిద్దరూ ఒకటైపోయారు అన్న సంగతి ఇప్పుడు అర్థమైంది. రెండు రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు ప్రజలు వేరైనా ఈ నేతలు మాత్రం ఒకటయ్యారన్న సంగతి ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది.

దివ్యాంగుల ప్రతిభ స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే గణబాబు

విశాలాంధ్ర - మల్కాపురం: దివ్యాంగులలో ఎంతో ప్రతిభ కలవారు ఉన్నారని, వారి విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. స్థానిక మల్కాపురంలోని ప్రకాష్ నగర్‌లో గల శ్రీ విఘ్నేశ్వర వెంకట సాయి దివ్యంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. క్రీడల్లో కూడా దివ్యాంగులు రాణించడం గర్వకారణం అని అన్నారు. దివ్యాంగుల సంఘ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీ కుమార్, సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ క్యాస్లిన్, జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, భారతీయ జనతా పార్టీ వార్డు అధ్యక్షులు పంచదార్ల అప్పలరాజు తదితరులు ప్రసంగించారు. అనంతరం దివ్యాంగులకు వీల్ చైర్స్‌ను, అంధులకు స్టిక్స్‌ను, ఉచిత పాసులను పంపిణీ చేశారు. సమావేశంలో స్థానిక తెలుగుదేశం నాయకులు మజ్జి సోమేష్, కోరిబిల్లి రాము, జాతీయ సేవా పథక కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ప్రాంతాలకు అతీతంగా అందరివాడు: ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర - పెందుర్తి : జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రాంతాలకు వర్గాలకు అతీతంగా అందరివాడని పెందుర్తి ఎమ్మెల్యే, విశాఖ రూరల్ జిల్లా జనసేన అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. సుజాతనగర్ జనసేన కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ కోనసీమ కొబ్బరి చెట్ల విషయంలో, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దు అని తెలంగాణ నాయకులకు విజ్ఞప్తి చేశారు. పవన్ కళ్యాణ్ మాట సంకల్పం ఎప్పుడూ ఒక మంచి కార్యక్రమం చేయాలనే తపన తప్పితే దాంట్లో మరొక ఉద్దేశం ఉండదన్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రతి చిన్న విషయానికి పెడర్థాలు తీసే నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే రమేష్ బాబు పేర్కొన్నారు.

నూతన జోనల్ కార్యాలయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెండు జోనల్ కార్యాలయాలను మంజూరు చేసిన నేపథ్యంలో 51వ వార్డు మాధవధార వుడా లేఔట్‌లో నిర్మాణ దశలో ఉన్న జీవీఎంసీ నార్త్ జోన్ కార్యాలయాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఆ సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నార్త్ జోన్ కార్యాలయంలో అన్ని సదుపాయాలతో విధులు కార్యాచరణకు సిద్ధం చేయాలని, వార్డు నెంబర్ 85లో రాజీవ్ గాంధీ కల్యాణ మండపం లో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటుకు డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తి చేసి సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణరాజును ఆదేశించారు. బుధవారం ఆయన మాధవధార వుడా లేఅవుట్‌లో తాత్కాలికంగా సిద్ధం చేసిన నార్త్ జోన్ కార్యాలయాన్ని, అగనంపూడిలో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయం ఏర్పాటుకు సూచించిన రాజీవ్ గాంధీ కళ్యాణమండపాన్ని అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉత్తర్వుల మేరకు ప్రస్తుతమున్న మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ 8 జోన్లకు బదులుగా 10 జోనల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎస్.ఎ.డి. కొత్త రోడ్డు సమీపంలో వెస్ట్ జోన్ కార్యాలయం (ప్రస్తుతం జోన్ 5 జ్ఞానాపురం కార్యాలయం) శాశ్వతంగా ఏర్పాటు చేసుకునేందుకు అనువైన స్థల పరిశీలన చేయాలని జోనల్ కమిషనర్ బి. రాముకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి, పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు పద్మావతి, తారా ప్రసన్న ,దిలీప్ , ఎం.ఆర్.ఎస్. అప్పారావు, ఉపకార్య నిర్వహక ఇంజనీరు భరణి కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్రావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏపీడి పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గీతం విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ విద్యార్థులకు నూతనంగా ప్రారంభించిన "టెక్నాలజి ఎక్స్‌ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ (టెప్)" కోర్సులో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమలోని వినూత్న ఆలోచనలను ఆకర్షణీయమైన ఇంజనీరింగ్ నమూనాల రూపంలో బుధవారం ప్రదర్శించారు.

విద్యార్థులు అధునాతన ఉపకరణాలతో పాటు 3డి ప్రింటింగ్, డ్రిల్లింగ్, కటింగ్, గ్రైండింగ్, స్మార్ట వ్యవసాయ పద్ధతులు ఉపయోగించి రైతలకు ఉపయోగ పడే పరికరాలు, ఇనుము, ప్లాస్టిక్‌లు, చెక్కతో సాంకేతిక ఉత్పత్తులను రూపొందించి యువ ఆలోచనలను చాటిచెప్పారు. గీతం ఇంజనీరింగ్ విద్యార్థులు దాదాపు 150 మంది బృందాలుగా ఏర్పడి దాదాపు 32 కి పైగా సాంకేతిక ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరై విద్యార్థులను అభినందించారు. గీతం మెకానికల్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి, నగరంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక రోడ్డు ఏర్పాటుకు కృషి

విశాలాంధ్ర - తగరపువలస: భీమిలి జోనల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన స్పందన కార్యక్రమంలో స్థానిక రెండో వార్డు ప్రజాప్రతినిదులు గ్రామాల్లో ఉన్నటువంటి ప్రధాన సమస్యలపై

వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతిపత్రంపై స్పందించిన కమిషనర్ మంగళవారం సంబంధిత అధికారులను పంపించారు. మొదటగా 2వ వార్డు నమ్మివానిపేట గ్రామంలో స్మశానవాటికకు వెళ్లే రోడ్డు మార్గంపై దృష్టి పెట్టడం జరిగింది. గత వైసీపీ హయాంలో సగంలో ఆగిపోయిన రోడ్డును పూర్తి చెయ్యాలని, అందుకు సంబంధించిన నిధులు మంజూరు చేస్తామని సానుకూలంగా స్పందించారు. ఇంచార్జ్ ఏఈ భార్గవి, వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్ రోడ్డుకు సంబంధించి ఎస్టిమేషన్ తయారుచేసి కమిషనర్‌కి అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి, భీమిలి నియోజకవర్గ బూత్ కమిటీ ఇన్‌చార్జి శిల్లా వంశీ క్రిష్ణ రెడ్డి, బిసి సెల్ సీనియర్ నాయుకులు నమ్మి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక నేరస్తుడు రఘు రామకృష్ణరాజును అరెస్టు చేయాలి

విదసం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: బ్యాంకు రణాలు ఎగవేసి ఆర్థిక నేరస్తుడుగా సీబీఐ కేసులో నిందితుడుగా ఉన్న డిప్యూటీ స్పీకర్ రామ కృష్ణరాజును తక్షణమే అరెస్టు చేయాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. బుధవారం విశాఖ అంబేద్కర్ భవన్‌లో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెంకటరావు మాట్లాడుతూ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌ను ఉద్యోగం నుండి తొలగించాలని డీఓపీటీకి ఫిర్యాదు చేయడం గురివింద గింజ వైఖరి అని విమర్శించారు. ఇండ్ పవర్ కార్పొరేషన్ పేరుతో రఘు రామకృష్ణరాజు ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుండి 970 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకు నుండి 826 కోట్లు రుణం తీసుకుని ఎగవేశారని, దీనిపై 2022 జనవరిలో సీబీఐ చార్జి వేసిందన్నారు. 2024 మే నెలలో రఘు రామ కృష్ణరాజు ఆస్తుల వేలానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఆదేశించిందన్నారు. సీబీఐలో నిందితుడుగా ఉన్న డిప్యూటీ స్పీకర్‌ను సీబీఐ అరెస్టు చేయాలని, రాష్ట్రపతి స్పందించి డిప్యూటీ స్పీకర్ నుండి తొలగించాలని వెంకటరావు డిమాండ్ చేశారు. పీవీ సునీల్ కుమార్ పై వ్యక్తిగత కక్ష తోనే ఆయన మాటలను తప్పుడుగా వర్ణిస్తున్నారని మండి పడ్డారు. దళితులు కాపులు ఏకం కావాలని 2014లోనే పవన్ కళ్యాణ్ విశాఖ అంబేద్కర్ భవన్‌లో మకాం వేశారని, మాయావతికి పాదాభి వందనం చేశారని, ఇతర వర్గాలతో కలిసి రాజకీయ ప్రయాణానికి సునీల్ సూచనను రాష్ట్రంలో దళిత మేధావులు స్వాగతిస్తున్నారన్నారు. శాసన సభలో చిరంజీవిని అవమానిస్తూ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు నేటికి రికార్డుల నుండి రఘురామ తొలగించ లేదన్నారు. జాజి ఓంకార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సోదదాసి సుధాకర్, బూల భాస్కర రావు, గుడివాడ ప్రసాద్, డి.నిర్మల, ఎయిమ్ నుండి మేరుగ శేఖర్, ఆల్మండ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భారత్-దక్షిణాఫ్రికా క్రికెట్ మ్యాచ్ ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - పీఎం పాలెం: విశాఖపట్నంలోని పీఎం పాలెంలో గల ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో డిసెంబర్ 6న జరగనున్న భారత్-దక్షిణాఫ్రికా మధ్య 3వ వన్డే మ్యాచ్‌కు భారీగా ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో ఏసీఏ ఉన్నతాధికారులు బుధవారం గ్రౌండ్, పిచ్, అవుట్‌ఫీల్డ్, స్టేడియం సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సమీక్షలో ఏసిఏ సీఓఓ గిరిష్ డాంగ్రే, చీఫ్ క్యూరేటర్ నాగ మల్లయ్య, స్టేడియం ఇన్‌చార్జ్ జేకేఎం రాజు, సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఆర్వీ ప్రసాద్, మీడియా మేనేజర్ వై.వెంకటేష్ పాల్గొన్నారు. అధికారులు పిచ్ తయారీ, గడ్డి కటింగ్, డ్రైనేజ్ వ్యవస్థ, లైటింగ్, ప్రేక్షకుల సీటింగ్, పార్కింగ్, భద్రత, మీడియా బాక్స్, ప్రసార సదుపాయాలు వంటి అన్ని విభాగాలను విడివిడిగా పరిశీలించి, మ్యాచ్ సందర్భంగా ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ స్టేడియం రాష్ట్ర గౌరవం అని, అంతర్జాతీయ ప్రమాణాలకు ఎటువంటి రాజీ ఉండదన్నారు. ఆటగాళ్లు, ప్రేక్షకులకు అత్యుత్తమ అనుభవం కల్పిస్తామన్నారు. బ్యాటింగ్ - బౌలింగ్ రెండింటికీ సహాయపడేలా పిచ్ తయారు చేశామన్నారు. అధికారులు విశాఖ ప్రజలను, కుటుంబాలను, అభిమానులను డిసెంబర్ 6న స్టేడియంలో ప్రత్యక్షంగా మ్యాచ్‌ను ఆస్వాదించమని ఆహ్వానిస్తూ, అన్ని ఏర్పాట్లు పర్ఫెక్ట్‌గా ఉన్నాయని స్పష్టం చేశారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - ఆనందపురం: భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో ఆనందపురం మండలంలో వేములవలస శ్మశాన వాటిక రోడ్డు నుండి బంటుపల్లి గ్రావ పంచాయతీ పరిధిలో దొంతల వారి కల్లాల వరకు సుమారు 1.5 కిలోమీటర్ రోడ్డు పనులకు స్థానిక జడ్పీటిసి కోరాడ వెంకటరావు చేతుల మీదగా శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఉదయం ప్రారంభించారు. ప్రస్తుతం బంటుపల్లి కల్లాలకు వెళ్తున్న మార్గం తరచు ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులకు పడుతున్న నేపథ్యంలో భవిష్యత్తు తరాల ఉపయోగం దృష్ట్యా ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం జనరల్ ఫండ్స్, నుంచి నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, స్థానిక సర్పంచ్ కోన శ్రీనివాసరావు, ఎంపీటీసీ కోరాడ అచ్యుత రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, మాజీ సర్పంచ్ బంటుపల్లి నాగరాజు, గ్రామ టీడీపీ ప్రెసిడెంట్ బంటుపల్లి గోవిందరావు, బంటుపల్లి శ్రీనివాసరావు, మీసాల శంకర్రావు, బంటుపల్లి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

సృష్టిలో అందరికంటే గొప్పవారు రైతులే..

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - ఆనందపురం: రైతే రాజు అని రైతు కన్నా గొప్పవాడు లేడని దేశానికి అన్నం పెట్టే దాత అన్నదాత అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆనందపురం మండలం బోని గ్రామంలో రైతన్న మీకోసం సమగ్ర ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు పాల్గొని నవంబర్ 24 నుండి 29 వరకు ప్రతి గ్రామంలో రైతన్న నీకోసం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని రైతు కుటుంబాలను సందర్శించి వారి అవసరాలు, వ్యవసాయ అనుబంధ రంగాలు అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక గురించి తెలియపరచాలని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 14981 మంది రైతులకు 10 కోట్ల 60 లక్షల రూపాయలు అన్నదాత సుఖీభవ పథకం కింద అందజేశామని, ఇనాం భూము లకు సంబంధించిన రైతులకు గత రెండు వాయిదాలుగా రావాల్సినటువంటి సుఖీభవ కూడా రైతుల ఖాతాలో జమ చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామ స్వామి నాయుడు, జనసేన నాయకులు షాకరి శీను బాబు, చిక్కాల విజయ బాబు, సోరాల వరప్రసాద్, బిఆర్‌బి నాయుడు, భీమిలి జడ్పిటిసి గాడు వెంకటప్పుడు, మాజీ ఎమ్మెల్సీ రామారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ జ్ఞాన వేణి, ఆనందపురం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు గండ్రెడ్డి సోంబాబు, పాండ్రంకి అప్పలరాజు, రౌతు నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి కె అప్పలస్వామి, జిల్లా ఉద్యానవని అధికారి శ్యామల, ఏపీఎస్ఈఈడిఎస్ డిఎం సాయి, ఏపీఎంఐపి పిడి మన్మధరావు, భీమిలి వ్యవసాయ సంచాలకులు బి విజయప్రసాద్, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి చైతన్య, ఆనందపురం వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ, భీమిలి ఏవో శివ కోమలి, పద్మనాభం ఏవో సింహాచలం, ఉద్యానవనం అధికారి సోనీ, పశు వైద్యులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

పులి భూలోకరెడ్డి పేరుపై శిలా ఫలకం ఆవిష్కరణ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఉక్కు నిర్వాసితుల సంక్షేమం కోసం తన చివరి శ్వాస వరకు పనిచేసిన అజాత శత్రువు పులి భూలోక రెడ్డి గౌరవార్థం జీవీఎంసీ కౌన్సిల్ 2010 లోనే పెద గంట్యాడ మండలం నెల్లిముక్కు గ్రామంలో నిర్మించిన జీవీఎంసీ కళ్యాణ మండపానికి ఆయన పేరును పెట్టిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే చేతుల ద్వారా శిలా ఫలకాన్ని ఆవిష్కరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు చెప్పారు. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా శ్రీనివాస రావు, గాజువాక టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణా రెడ్డి, కూటమి నాయకులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్ళు, శ్రీమునిరి శ్రీనివాసరావు, పులి సురేష్ రెడ్డి(బాబీ), బస అప్పల రెడ్డి, ములకల పల్లి ప్రకాష్, ములకలపల్లి వంశీ, నీలాపు అప్పల రెడ్డి, కండిపిల్లి రమణ పాల్గొన్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ1.66 కోట్లు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారికి ముడుపులు, మొక్కుబడులుగా హుండీ ఆదాయం రూ.1,66,01,951.00 కోట్లు లభించిందని ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి సుజాత తెలిపారు. బంగారం 61 గ్రాములు.150 మిల్లీ గ్రాములు, వెండి 720 గ్రాముల 000 మిల్లీ గ్రాములు. విదేశీ భక్తులు యు.ఎస్.ఏ 397 డాలర్లు, ఒమన్ 1 రియల్ 400 పైసా, కువైట్ 12 దిరమ్స్, సౌదీ అరేబియా 10 రియల్, సింగపూర్ 12 డాలర్లు, ఖతర్ 1 రియల్, మలేషియా 1 రింగేట్, భూటాన్ 50 రూపాయలు, ఇతర దేశాలు 20 రూపాయలు వచ్చినట్టు డిప్యూటీ ఈఓ రాధ తెలిపారు.

పీహెచ్‌సీలను సందర్శించిన డీఎంహెచ్‌ఓ

విశాలాంధ్ర - కొమ్మాది: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు బుధవారం ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మారికవలస పట్టణ ఆరోగ్య కేంద్రం, మధురవాడ పీహెచ్‌సీలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా కేంద్రాల్లో జరుగుతున్న ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఏబీహెచ్‌ఏ ఐడీ రిజిస్ట్రేషన్ల పురోగతిని, ఏ.ఎన్.ఎం.సేవల నాణ్యతను డీఎంహెచ్‌ఓ పరిశీలించారు. ఫార్మసీని తనిఖీ చేసి, నిల్వ ఉన్న మందుల ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా గమనించారు. మందుల స్టోర్స్ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. గర్భిణీలకు అందించే సేవలు, ఎన్.సి.డి. 4.ఓ.. స్క్రీనింగ్ సేవలు సాధ్యమైనంత వరకు అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. "స్క్రబ్ టైఫస్" వ్యాధి గురించి సిబ్బందికి, రోగులకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధి ప్రాణాంతకం కాదని, దీని గురించి ప్రజలు ఎటువంటి భయాందోళనలు చెందనవసరం లేదని ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన హనుమద్వ్రతం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామివారి ఆలయంలో హనుమద్వ్రతం ఘనంగా జరిగింది. ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు ప్రత్యేక హెూమం, పూర్ణాహుతి తో కార్యక్రమం ముగిసింది అని స్థానాచర్యులు రాజగోపాల్ పేర్కొన్నారు. భక్తులు స్వామివారి హనుమత్ వ్రతం లో పాల్గొన్న భక్తులు అంజనీ సుతుని కృపకు పాత్రులు అయ్యారని ప్రధాన అర్చకులు తెలిపారు.

ప్రజలకు ఆరోగ్యం, ఆహ్లాదం అందించడమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర - పెందుర్తి: ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి తో పాటు ఆరోగ్యం, ఆహ్లాదం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన 8వ జోన్ 96వ వార్డు పరిధిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బృందావనం గార్డెన్స్ లో స్పోర్ట్స్ థీమ్ పార్కులో మౌలిక వసతులు కల్పించేందుకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విశాఖ నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమం అభివృద్ధితో పాటు ఆరోగ్యం, ఆహ్లాదం అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం పరిధిలో 96వ వార్డులో ప్రజల ఆరోగ్యం కొరకు సుమారు రూ . 155 లక్షల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అలాగే సుమారు రూ.198 లక్షల వ్యయంతో బృందావనం గార్డెన్స్ లో స్పోర్ట్స్ థీమ్ పార్క్ లోని మౌలిక వసతుల కల్పనకు పెందుర్తి శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామని తెలిపారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పెందుర్తి నియోజకవర్గం లోని అన్ని వార్డులను సమదృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెందుర్తి పరిధిలోని 96 వార్డులో సుమారు 3 కోట్ల 53 లక్షల రూపాయల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బృందావనం గార్డెన్స్ లో స్పోర్ట్స్ థీమ్ పార్కులో అన్ని వసతులు కల్పనకు శంకుస్థాపన చేశామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సేనాపతి వసంత, బల్ల శ్రీనివాసరావు తో పాటు జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ప్రవీణ్, సహాయక ఇంజనీరు శివకుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువత ఉన్నతంగా రాణించాలి

విశాలాంధ్ర - విశాఖపట్నం: గ్రామీణ యువత ఉన్నంగా రాణించాలని ఏయూ సిడిసి డీన్ ఆచార్య టి.వెంకట కృష్ణ అన్నారు. బుధవారం పార్వతీపురం జిల్లా శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గ్రామీణ అనుసంధానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన యువత ఉన్నత విద్య దిశగా అడుగువేయాలని సూచించారు. కుటుంబ పరంగా అనేక సవాళ్లు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ ఉన్నత విద్య కలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యశిస్తే అపార అవకాశాలు మీ సొంతం అవుతాయన్నారు. చదువుకోవాలనే తపన యువత కలిగి ఉండాలి. దేశాన్ని అభివృద్ధిచేసే సామర్థ్యం యువతకు ఉందన్నారు. ప్రతీ పౌరుడు ఉన్నతంగా చదివితే తన జ్ఞానం, మేధస్సుతో దేశ అభ్యున్నతికి పాటు పడటం సాధ్యపడుతుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామీణ ప్రాంతాలను, విద్యార్థులను అనుసంధానం చేయాలనే ఉన్నత ఆశయంతో ఈ కార్యక్రమానికి ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ ప్రారంభించిన విషయం తెలిసిందేనని చెప్పారు. భవిష్యత్ తరానికి ప్రేరణ కలిగించే విధంగా పాఠశాల, కళాశాల స్థాయి యువతకు నిపుణులైన ఆచార్యులతో ప్రత్యేక ప్రసంగాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉన్నత ఆలోచనలు రేకెత్తిస్తూ, సమున్నత లక్ష్యాలను స్థిరపరచుకునే విధంగా వారిని నడిపించడం జరుగుతోందన్నారు. నేడు పాఠశాలలో ఉన్న విద్యార్థులు ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతూ నాణ్యమైన విద్యను పొందాలన్నారు. ఉన్నత విద్య, పరిశోధన రంగాలలో ఆసక్తిని పెంచుకుని, భవిష్యత్తులో ఈ రంగాలలో చురుకుగా పాల్గొనాలన్నారు. విశ్వవిద్యాలయంలో ఉన్న కోర్సులు, వసతులు, హాస్టల్స్, గ్రంధాలయం, ఇతర మౌలిక వసతులను వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపవరింగ్ రూరల్ మైండ్స్ త్రూ నాలెడ్జ్ అండ్ ఆపర్చునిటీస్ అనే అంశంపై ఏయూ అవుట్ రీచ్ విభాగం డీన్ ఆచార్య డి.లలిత భాస్కరి, బయోటెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య పి.రాధిక తదితరులు ప్రసంగించారు. ఆచార్య డి.లలిత భాస్కరి సైబర్ నేరాలు- బద్రత చర్యలు అనే అంశంపైన, ఆచార్య పి.రాధిక ప్రతీరోజు జీవితంలో ఔషధ మెక్కల ప్రాముఖ్యత అనే అంశాలపై ప్రసంగించారు.ఉన్నత విద్యను అభ్యశించడం ద్వారా లభించే అపార అవకాశాలు, ఉన్నత విద్యలో ఉన్న కోర్సులు తదితర అంశాలపై వీరు విపులంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల సందేహాలకు ఆచార్యులు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్‌కు రెటినోపతి అఫక్ ప్రీ మెచ్యూరిటీ స్క్రీనింగ్ యంత్రం

విశాలాంధ్ర - పెందుర్తి : 18.64 లక్షల సి. ఎస్.ఆర్ నిధులతో హిందూస్తాన్ షిప్ యార్డ్, మినీ రత్న డిఫెన్స్ పిఎస్‌యు, స్పాన్సర్ చేసిన రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ స్క్రీనింగ్ పరికరాన్ని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో బుధవారం హెచ్‌సిఎల్ డైరెక్టర్ (కార్పొరేట్ ప్లానింగ్ పర్సనల్) కమోడోర్ రాకేష్ ప్రసాద్ ప్రారంభించారని శంకర్ ఫౌండేషన్ డీజీఎం కే.బంగార్రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా కమోడోర్ రాకేష్ ప్రసాద్ మాట్లాడుతూ అంధత్వ నివారణా యజ్ఞంలో శంకర్ ఫౌండేషన్ అందిస్తున్న అత్యున్నత కంటి వైద్య సేవలలో హిందూస్తాన్ షిప్ యార్డ్ భాగస్వామి కావడం ఎంతో సంతోషాన్నిస్తుందని కొనియాడారు. కంటి సంరక్షణ నిర్వహణ పద్ధతులకు ప్రసిద్ధి చెందిన శంకర్ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర జిల్లాలలో మారుమూల గ్రామాలకు అందిస్తున్న సేవలు చాల ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తమవంతు సహకారాన్ని కొనసాగిస్తామని తెలిపారు. శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఈ మద్దతు కేవలం విరాళం మాత్రమే కాదు, దృష్టి కోల్పోయే ప్రమాదంలో ఉన్న పిల్లలకు ఒక జీవనాధారం. మేము హెచ్ సి ఎల్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. హెచ్‌సిఎల్ తన పరికరాల మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో నిరంతర మద్దతు ఇచ్చినందుకు ఫౌండేషన్ తరపున జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జీఎం (కమర్షియల్) డి.శ్రీనివాసరావు, హెచ్‌సి కంపెనీ సెక్రటరీ బేగ్, మెడికల్ ఆఫీసర్ చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. శంకర్ ఫౌండేషన్ డిజీఎం (పేషెంట్ కేర్ కార్పొరేట్ రిలేషన్స్) వి.రమేష్ కుమార్ అతిథులను స్వాగతించారు. శంకర్ ఫౌండేషన్ రెటినా స్పెషలిస్ట్ డాక్టర్ సంజన కొత్త పరికరం యొక్క వినియోగాన్ని అతిధులకు వివరంగా చూపించారు. కార్నియా హెచ్‌ఓడి డాక్టర్ నస్రిన్, రెటినా హెచ్‌ఓడి డాక్టర్ టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - పద్మనాభం: రెడ్డిపల్లి భవితా కేంద్రం(ఎంపీపీ స్కూల్)లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా దివ్యాంగ, సాధారణ పిల్లలతో కలసి వైకల్యంపైన అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఆటలు, పాటలు, నృత్యం, చిత్రకళ వంటి పోటీలు నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభించే ముందు భవితా కేంద్ర రిసోర్స్ పర్సన్ లు భవితా కేంద్రం ద్వారా ఆందజేయబడుతున్న సేవలైన సంసిద్ధతా బోధన, ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీలతో పాటుగా, రవాణా భత్యం, సహాయక భత్యం, బాలికల అదనపు భత్యం, ఉపకార వేతనాలు కూడా ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యా శాఖాధికారి ఎస్‌డి.బాబూలాల్ మాట్లాడుతూ మండలంలో గల బడి ఈడు గల దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులందరూ కూడా ఈ భవితా కేంద్రం ద్వారా అందజేయబడుతున్న వివిధ రకాలైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైకల్యం గల పిల్లలలో ప్రత్యేకమైన సామర్థ్యాలు అంతర్లీనంగా ఉంటాయని, వాటిని ప్రత్యేకమైన బోధనా పద్ధతుల ద్వారా బయటకు తీయాలని సూచించారు. అనంతరం అతిథిగా విచ్చేసిన రెడ్డిపల్లి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, ఎంఎస్-ఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రముఖ శాస్త్రవేత్త హెలెన్ కెల్లర్ వినికిడి మరియు దృష్టిలోపం కల్గి ఉన్నప్పటికీ ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపాక విజయ కుమార్ దీక్షితులు విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు బోధనా సిబ్బంది మరింతగా కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భవితా కేంద్ర రిసోర్స్ పర్సన్ ఎం. శ్రీనివాసరావులు , స్పెషల్ టీచర్ ఆర్ . హైమా, ఎంపీపీ స్కూల్ రెడ్డిపల్లి ఉపాధ్యాయులు రెడ్డిపల్లి రవి శంకర్, కె.సురేష్, అంగన్వాడి సిబ్బంది, దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిశ్రమల వల్ల అనారోగ్యం బారిన ప్రజలు

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని 58వ వార్డు ములగాడ, చిన్న ములగాడ గ్రామంలో పరిసర ప్రాంతాల పరిశ్రమల మూలాన స్థానిక గ్రామస్తులు వాంతులు, జ్వరం, తలనొప్పి, ఏముకులు నొప్పులు, కళ్ళు మంటలు, గొంతులో నొప్పి, శరీరంపై దురదుల సమస్యలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బుధవారం స్థానిక గ్రామ కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు మూలాన వెలువడుతున్న వ్యర్థాలు అటు వాయు, నీటిలో కలవడం మూలాన ఈ గ్రామంలోని ప్రజలు తీవ్ర అనారోగ్యంగా పాలవుతున్నారని దీనిపై పలుమార్లు పరిశ్రమల యాజమాన్యాలకు విన్నవించుకున్నప్పటికీ ఎటువంటి ఫలితం లేదని తరచూ చలికాలంలో ఈ సమస్య అధికంగా ఉంటుందని దీని పరిష్కారానికి పరిశ్రమంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఐదు లక్షల యూనిట్ల విక్రయాలు దాటిన స్కోడా ఆటో ఇండియా

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశంలో విక్రయాల వృద్ధిని కొనసాగిస్తున్న స్కోడా ఆటో ఇండియా భారతదేశంలో ప్రవేశించిన తర్వాత 5 లక్షల యూనిట్‌ల విక్రయాలను మార్క్‌ను దాటింది. సిల్వర్ జూబ్లీలో, నెలవారీగా, త్రైమాసికంగా, వార్షికంగా ఎన్నో మైలురాళ్లను ఇప్పటికే చేరుకుంది. ఇక 2025 నవంబర్‌లో, దేశంలో మొత్తంగా 5,491 యూనిట్‌లను బ్రాండ్ విక్రయించి, గతేడాది ఇదే నెలతో పోలిస్తే 90 శాతం ఇయర్ ఆన్ ఇయర్ వృద్ధిని రికార్డ్ చేసిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా మాట్లాడుతూ అన్నారు. విస్తరిస్తున్న నెట్‌వర్క్, మా విలువ ఆధారిత ఆఫర్‌లు, ఇంకా మా విస్తృత ప్రోడక్ట్ పోర్ట్‌ఫోలియో మా 5 లక్షల విక్రయాల లక్ష్యాన్ని, ప్రతి నెలా మా స్థిరమైన విక్రయాల వృద్ధిని పెంచాయి. మా ప్రోడక్ట్‌లతో పాటు, కస్టమర్‌లకు, అభిమానులకు మరింత దగ్గరవడం ద్వారా ఈ వృద్ధిని ఇలాగే కొనసాగిస్తామన్నారు. సెడాన్ వైభవము భారతదేశంలో స్కోడా ఆటో పటిష్టమైన సెడాన్ వైభవంతో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. 130 సంవత్సరాల అంతర్జాతీయ వారసత్వం, భారతదేశంలో 25 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆక్టావియా ఈ బ్రాండ్‌కు గొప్ప వైభవాన్ని తీసుకొచ్చిందన్నారు. తమ 25వ ఏడాదిలో ఈ బ్రాండ్ సాధించిన ముఖ్య మైలురాళ్లలో ఆక్టావియా ఆర్‌ఎస్ పునరాగమనం ఒకటి, దీని ద్వారా ఇది భారతదేశంలోని అత్యంత పురాతన నేమ్‌ప్లేట్‌లలో ఒకటిగా నిలిచింది. భారతదేశానికి కేటాయించిన ప్రతి ఆక్టావియా కేవలం 20 నిమిషాల్లోనే పూర్తిగా అమ్ముడైంది. ఇక స్లావియా సెడాన్ విజయవంతంగా కొనసాగిస్తోందన్నారు.

పెన్షన్‌దారులు లైఫ్ సర్టిఫికెట్‌లు అందజేయాలి

జిల్లా ఖజానా అధికారి మోహనరావు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలో పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు అందరూ వార్షిక ధృవీకరణ (లైఫ్) సర్టిఫికేట్‌ను వచ్చే ఏడాది(2026) జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 లోపు జిల్లా ట్రెజరీ కార్యాలయాలు/డివిజనల్ ట్రెజరీ కార్యాలయాలు/సబ్ ట్రెజరీ కార్యాలయాలలో అందజేయాలని జిల్లా ఖజానా అధికారి కె.మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పెన్షనర్లు అందరూ వార్షిక ధృవీకరణ (లైఫ్) సర్టిఫికేట్‌లను ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా అందజేసి, పెన్షన్ పొందుటలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పొందవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు పెన్షనర్ల అసోసియేషన్‌లు పెన్షనర్ లలో అవగాహన కల్పించాలని కోరారు.

మౌగ్లి టీమ్ సందడి

కోలాహలంగా మారిన ఎన్‌ఎస్‌ఆర్‌ఐటి కళాశాల ఆడిటోరియం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలోని నడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో మౌగ్లి సినిమా ప్రమోషన్‌లో భాగంగా చిత్ర బృందం బుధవారం కళాశాలను సందర్శించడంతో క్యాంపస్ ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు, అధ్యాపకులు సినిమా టీమ్‌కు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. సినిమా హీరో రోషన్ కనకాల, హీరోయిన్ సాక్షి సాగర్ మ్హాదోల్కర్ విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతూ సినిమా కథ, పాత్రలపై చేసిన కసరత్తులు, షూటింగ్‌లో ఎదురైన అనుభవాల గురించి ఆసక్తికర విషయాలు విద్యార్థులతో పంచుకున్నారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన హర్ష తన వినోదాత్మక శైలిలో షూటింగ్ జ్ఞాపకాలను పంచుకొని విద్యార్థుల్లో నవ్వులు పూయించారు. ఆయన చెప్పిన సంఘటనలు కార్యక్రమానికి మరింత రసవత్తర వాతావరణాన్ని తీసుకొచ్చాయి. ఎన్‌ఎస్‌ఆర్‌ఐటి విద్యార్థుల ఉత్సాహం, విశాఖపట్నం సంస్కృతి, ఆతిథ్యపూర్వకతపై సినిమా టీమ్ ప్రశంసలు కురిపించింది. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ నడింపల్లి సత్యనారాయణ రాజు, సెక్రటరీ డా. ఎన్. ప్రసాద రాజు, ప్రిన్సిపాల్ డా. ఎస్.శంభు ప్రసాద్, సీఎంవో డా. పి.ఎస్. రాజు తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

విశాలాంధ్ర - మధురవాడ: జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ట్రాఫిక్, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోగులకు, వైద్యులకు, సిబ్బందికి ట్రాఫిక్ నియమాలు, రోడ్ సురక్షిత విధానాలు గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి.రాజారావు, ఏ.వరప్రసాద్‌లు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ట్రాఫిక్ నియమాలు పాటించడం, బస్సులో ప్రయాణిం చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా వుండాలని, మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని సూచించారు. హెల్మెట్, సీట్బెల్ట్ ధరించడంపై అవగాహన కల్పించారు. బస్సులో అత్యవసర ద్వారం పనితీరు, అగ్నిమాపక సామగ్రి, డ్రైవర్ల లైసెన్సులు మొదలుకొని బస్సులకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం వారు స్థానిక మీడియాతో మాట్లాడుతూ స్కూల్స్, కాలేజీల తో పాటు హాస్పిటల్,కార్యాలయాలకు సంబంధించిన బస్సులు, ఇతర వాహనాల తనిఖీ విధిగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు,స్టాఫ్,శిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చందన దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందన దీక్షలు బుధవారం ఉదయం వైభవంగా ప్రారంభమయ్యాయి. డిప్యూటీ కమిషనర్, ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి సుజాత ఆదేశాల మేరకు ఏ.ఈ.ఓ తిరుమలేశ్వరరావు పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, వేదపండితులు బుధవారం ఉదయం నుంచి 2025 జనవరి 12వ తేదీ 2026 వరకు మండల దీక్షలు ప్రారంభం చేశారు. చందన మాల దీక్ష తీసుకున్న భక్తులకు మాల ధారణ చేశారు. అదేవిధంగా డిసెంబర్ 11 నుంచి జనవరి 2026, 12వ తేదీ వరకు రెండో విడత 32 రోజుల దీక్షలు చేపట్టనున్నారు. అయితే సింహాద్రి అప్పన్న మాల వేసుకున్న భక్తులకు తులసి మాల, స్వామి ప్రతిమ దేవస్థానం వారు ఉచితంగా ఇస్తారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఏజెన్సీ ప్రాంతాలు ముంచంగిపుట్టు, హుకుంపేట, డుంబ్రిగుడ, అరకు, జి.మాడుగుల, పాడేరు, చెరువుపాకల, పెదగూడ, కుమ్మరిపుట్, చోడవరం, మాడుగుల, తదితర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో గిరిజనులు దీక్ష తీసుకోవడం ప్రారంభించారు. ఒడిశాలోని ఛత్రపూర్, బరంపురం, గోపాలపురం తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు, తెలంగాణకు చెందిన పలువురు భక్తులు దీక్షను స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలోనే చందన దీక్షలను అధికారికంగా నిర్వహించాలని దీక్షాధారులంతా సింహాచలం దేవస్థానం అధికారులను కోరారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు కృష్ణరాయపురం నియర్ జ్యోతినగర్ లో జీవీఎంసీ నిధులు రూపాయలు 29.88 లక్షలతో జరుగుతున్న నూతన సిమెంట్ రోడ్డు పనులను బుధవారం పెందుర్తి బిజెపి నాయకులు,స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వార్డులో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు త్వరిత గతిన పూర్తిచేయాలని, వాటరింగ్ తప్పనిసరిగా చేయ్యాలని కాంట్రాక్టరుకు సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ భద్ర, 95వ వార్డు టిడిపి అధ్యక్షులు అయిత ఎర్నిబాబు, బిజెపి 95, 97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్, బిజెపి 95, 97వ వార్డుల ఉపాధ్యక్షులు పిడివి.ప్రసాద్, బీజేవైఎం విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు గురునాథ్, 95వ వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి మద్దాల శ్రీనివాసరావు, కూటమి నాయకులు దలాయి శ్రీను, దొరబాబు, అరిపాక కృష్ణ, మోహన్, వివిధ కోలనీల ప్రతినిధులు అంగటి సూరిబాబు,పిల్లల శ్రీనివాసరావు,కోలని ప్రజలు,తదితరులు పాల్గొన్నారు,

రాహుల్ గాంధీని విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి తీసుకువస్తాం

కాంగ్రెస్ నేత సునీల్ అహిరాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఏఐసీసీ ఆదేశాల మేరకు సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ సంస్థగత నిర్మాణం కాంగ్రెస్ పార్టీపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి, విశాఖ జిల్లా పరిశీలకులు సునీల్ అహిరా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ ఎన్నికల సందర్భంగా బుధవారం విశాఖ తూర్పు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ సంస్థగత నిర్మాణంలో భాగంగా విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి వారి మనసులో ఉన్న అభిప్రాయం తెలుసుకొని వారి అభీష్టం మేరకు మెజారిటీ నిర్ణయంతో పార్టీ జిల్లా అధ్యక్షుడిని ఎంపిక చేయడానికి తాను విశాఖ వచ్చానని, జిల్లాలో నాయకులు పార్టీని వీడిన క్యాడర్ చెక్కు చెదరలేదన్నారు. కొత్త డీసీసీ ఎంపిక తరువాత పార్టీ బలోపేతంపైన దృష్టి పెడతామని, ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తామని ఆయన అన్నారు.,విశాఖకు స్టీల్ ప్లాంట్ కోహినూర్ వజ్రం లాంటిదని, ఇందిరమ్మ ఇచ్చిన స్టీల్ ప్లాంట్ బీజేపీ తన కార్పొరేట్ మిత్రుడు అదానికి అమ్మేస్తోందని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ పై స్పష్టమైన ప్రకటన చేసేవరకు జిల్లాలో బీజేపీ నాయకులను తిరగనీయకుండ అడ్డుకోవాలని ఆయన స్టీల్ ప్లాంట్ ఉక్కు కార్మిక సంఘం నాయకులకు, నిర్వాసితులకు పిలుపునిచ్చారు. లోకసభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ త్వరలో విశాఖ స్టీల్ ప్లాంట్‌కి వస్తారని, స్టీల్ ప్లాంట్‌ని అమ్మనివ్వమని సెయిల్ లో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజకవర్గం నుండి పలువురు విద్యావంతులు డా జీ పవన్ కుమార్, డా. విక్రమ్, డా మల్లెల రాజేంద్ర ప్రసాద్, మెహెష్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఏపీసీసీ పరిశీలకులు అమర్ జా బేగం, మార్టిన్ లూథెర్, జమ్ము ఆదినారాయణ,పీసీసీ ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్, ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్, డీసీసీ కోర్డినేటర్ ఎల్‌ఎన్ హాసిని వర్మ, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి,దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ కే వి సూర్యనారాయణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాండవ గాయత్రి, సీనియర్ నాయకులు గుత్తుల శ్రీనివాస్, వజ్జపర్తి శ్రీనివాస్, జగన్ మురారి,సోడాదశి సుధాకర్, వై ఎస్ జగన్, ఫర్వీన్ ఖాన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకి మూడు నెలలకోసారి జాబ్ మేళా

కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విభిన్న ప్రతిభావంతుల సౌకర్యార్థం ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తామని, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు తప్పకుండా అందేలా చర్యలు తీసుకుంటాని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. సాధారణ పౌరులకు దీటుగా అన్ని రకాల కార్యకలాపాల్లో ఉత్సాహంగా వ్యవహరిస్తున్న విభిన్న ప్రతిభావంతుల పనితీరు ప్రశంసనీమయని, వారి నడక, నడత అందరిలో స్ఫూర్తి నింపుతుందని ఉద్ఘాటించారు. ఇటీవల అంతర్జాతీయ అంధుల క్రికెట్ మ్యాచ్ లో కీలకంగా వ్యవహరించి విజయం సాధించిన పాంగి కరుణ కుమారి ఆట తీరే దానికి నిదర్శనమన్నారు. అంగవైకల్యం కలిగిన వారు కుంగిపోకుండా ప్రతి ఒక్కరూ

ఒక కరుణ కుమారిలా ఎదగాలని ఆకాంక్షించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో బుధవారం జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అందరితో సమానంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలు అమలు చేస్తోందని, ఎన్నో రకాలుగా ఊతమిస్తుందని, అధికార యంత్రాంగం కూడా విభిన్న మార్గాల్లో చేయూతనందిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. పింఛను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచిందని, అలాగే మంచానికి పరిమితమైన వారికి రూ.5వేల నుంచి రూ.15వేలకు పెంచిందని గుర్తు చేశారు. సంవత్సరంలో ఏడు రోజుల ప్రత్యేక సెలవులు ఇస్తోందని, ఉద్యోగ నియామకాల్లో అర్హత వయసు 52 సంవత్సరాలకు పెంచిందని, ముఖ ఆధారిత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చిందని వివరించారు. సమానత్వంతోనే సరైన అభివృద్ధి సాధ్యమని, దానికి అనుగుణంగానే అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా అంగవైకల్యం కలిగిన చిన్నారులు వేసిన నృత్యాలు, ఇచ్చిన ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని, వారికి శిక్షణ అందించిన గురువులను, నిర్వాహకులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

ఈగో అనే అంగవైకల్యాన్ని పోగొట్టుకోవాలి : డీఎల్ఎస్ఏ కార్యదర్శి

అంగవైకల్యం కలిగిన చిన్నారులను, వారి ప్రతిభను చూసి చాలా ముచ్చటేసిందని, వారి ప్రతిభ నిజంగా చాలా అబ్బురపరిచిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్. సన్యాసినాయుడు పేర్కొన్నారు. అంగవైకల్యం కలిగినా వీరిలో అద్భుతమైన శక్తి సామర్థ్యాలు దాగి ఉంటాయని, సాధారణ పౌరుల్లో మాత్రం ఈగో అనే అంగవైకల్యం ఉంటుందని అన్నారు. అంగవైకల్యం కలిగిన వారిని గౌరవిస్తూ.. తమతో సత్సమానంగా చూసుకోవాలని హితవు పలికారు.

521 మంది ప్రశంసా పత్రాల అందజేత..

ఈ క్రమంలో యూసీడీలో రెండు ప్రత్యేక బృందాలకు రూ.13 లక్షల విలువగల చెక్కును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శితో కలిసి లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన 521 మందికి ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో భాగంగా అంగవైకల్యం కలిగిన చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. . కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె. కవిత, యూసీడీ పీడీ సత్యవేణి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె. రామారావు, సీపీవో

శ్రీనివాసరావు, ఏపీసీ చంద్రశేఖర్ ఇతర అధికారులు, వికలాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల టాలెంటును వెలికి తీసి ప్రోత్సహించాలి

బిజెపి బిసి నేత మూల వెంకటరావు

విశాలాంధ్ర -పెందుర్తి : సమాజంలో విభిన్న ప్రతిభావంతుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారిని అన్ని విధాల ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి బీసీ నేత మూల వెంకట్రావు అన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిభావంతులను సునిశితం చేసే సమస్యలను చర్చించేందుకు, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలలో వైకల్యాలున్న వ్యక్తులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా డిసెంబర్ 3న, ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినంగా జరుపుకుంటామని, పేదరికం వల్ల ఉత్పన్నమవుతున్న వైకల్యం భారత్ లాంటి దేశాల్లో ఎక్కువగా ఉందని, దేశంలో ప్రస్తుతం 10 కోట్ల మంది దివ్యాంగులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. ప్రధాన స్రవంతిలో వీరిని ఎక్కడా చూడం...అంత మాత్రాన వారు మన మధ్యలో లేరని కాదు అని పేర్కొన్నారు. ఒక జాతిగా, దేశంగా "మనం వారిని ప్రధాన స్రవంతిలో కలపడంలో నిర్లక్ష్యం వహించాం. దీంతో దేశాన్ని నేటికి వైకల్య సమస్య వేదిస్తోందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సాంఘిక జీవనం వారికి అందని ద్రాక్షగా మిగిలిపోయాయన్నారు. పేదరికం- వైకల్యం మధ్య సంబంధం ఉందని 2014 ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన డిజేబులిటి రిపోర్టు చెబుతున్నా, ఆదిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. విభిన్న ప్రతిభావంతుల విద్య మనకు ఒక గొప్ప బాద్యత. పాఠశాలల్లో వారికి ప్రత్యేక తరగతులు, సహాయక ఉపాద్యాయులు ప్రత్యేక వసరులు అవసరమని, చదివితే వారు గొప్ప సమర్థులౌతారని, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, ఉద్యోగ అవకాశాలతో వారు ఇతరులపై ఆధారపడకుండా సొంత కాళ్లపై నిలబడగలుగుతారని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భవనాలు, పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులలో, ప్రత్యేక సదుపాయాలు కలిగించే విదంగా చర్యలు ఉండాలన్నారు. ఒక ర్యాంప్ నిర్మాణం వారు నడవడానికి మాత్రమే కాదు.. వారి గౌరవం కోసమన్నారు. వారిపై కనికరం చూపడం కాదు మనతో సమానంగా చూడడం నేర్చుకోవాలి. వారు సమాజానికి ఒక ఆస్తి, వారిలో ప్రతిభను కనుగోవడానికి మంచి సంకల్పం కావాలి, మానవత్వం అనేది మాటల్లో కాదు, అండగా నిలిచి చిన్న చిన్న పనుల్లో ఉండాలన్నారు. డిసెంబరు 3 ను ఒక ఉత్సవంలా జరపడంకాదు, ఒక ప్రమాణంలా స్వీకరించాలన్నారు. మనం ఎక్కడ ఉన్న, ఏస్థాయిలో ఉన్న ఒక విభిన్న ప్రతిభా వంతునికి సహాయం అందించడానికి ముందుండాలి. విభిన్న ప్రతిభావంతుల ఆనందం మన ఆనందంగా బావించే రోజు వచ్చినప్పుడే నిజమైన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం అని మూల వెంకటరావు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలి

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్రంతో పాటు భీమిలి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలని ఏఐసిసి అబ్జర్వర్ సునీల్ అహీర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వేములవలస గ్రామంలోని శుభశ్రీ కళ్యాణ మండపంలో భీమిలీ నియోజకవర్గం ఇన్చార్జి సవరవిల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే అంధ్రప్రదేశకు ప్రాజెక్టులు నిర్మాణాలు జరిగాయలని గుర్తు చేశారు. అ తరువాత వచ్చిన పార్టీలన్నీ మాయమాటలతో ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఫిం చన్, ఆరోగ్యశ్రీ, 108, ప్రాజెక్టులు నిర్మాణాలలో పాటు అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ హాయంలోనే అమలు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పార్టీలన్నీ అది చేస్తాం. ఇది చేస్తాం అని చెప్పడమే తప్ప ఆచరణ మాత్రం జరగదన్నారు. మరళా ఆంధ్రప్రదేశకు కాంగ్రెస్ పార్టీ అవసరముందన్నారు. ప్రతీ ఒక్కరూ గ్రామ స్థాయిలో పర్యటించి కాం గ్రేస్ పార్టీ వైభవాన్ని వివరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటూ పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తగిన సలహాలు, సూచనలు

అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి అబ్జర్వర్స్ మార్టన్ లూథర్, అమరహ బేగ్, జమ్మ్మ ఆదినారాయణ, జిల్లా ఇన్చార్జి అడ్డాల వెంకట ధర్మరాజు, విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పడాల.రమణభీమిలీ ఇన్చార్జి సవరవిల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.